

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## నెల్లూరు జిల్లాలో టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు వాస్తవమేనా..?

**- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ పార్కుల పథకం కింద నెల్లూరు జిల్లాలో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసిందనేది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరాతీశారు. మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు పలు ప్రశ్నలు వేశారు. ప్రాజెక్టు వ్యయం రూ.103 కోట్లు కాగా.. పార్కులో 10 యూనిట్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలపై ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు కేవలం రూ.20కోట్లు మాత్రమే గ్రాంట్‌గా విడుదల చేశారన్న విషయమై ఆయన వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరెటా లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ పార్క్ పథకం కింద, ప్రభుత్వం మార్చి 24, 2015న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో తారకేశ్వర టెక్స్‌టైల్స్ పార్కు ప్రైవేటు లిమిటెడ్‌ను ఆమోదించిందన్నారు. దీని ప్రాజెక్టు వ్యయం రూ.103.44 కోట్లు కాగా.. పెట్టుబడి, ఉపాధి లక్ష్యం వరుసగా రూ.223 కోట్లు, 2,275 ఉద్యోగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూ.40కోట్లలో ఇప్పటి వరకు రూ.20 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు. పార్కు సాధించిన ప్రస్తుత పెట్టుబడి, ఉపాధి లక్ష్యాలు వరుసగా రూ.87.43 కోట్లు, 480గా ఉందన్నారు. టెక్స్‌టైల్స్ పార్కు తాజాగా సమీక్షను ప్రాజెక్టు అప్రూవల్ కమిటీ(పీఏసీ) 21 నవంబర్ 2025 న నిర్వహించిందని, పథకం మార్గదర్శకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ వాటా విడుదల చేయబడిందన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబరు 2, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 13781 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 69.369టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి50, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 2650 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.398 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వానికి నేతలు, కార్యకర్తలు కీలకం

- మంత్రి నారాయణ
- డివిజన్లలో పార్టీ బాధ్యతలు చేపట్టిన నేతలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి
- పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తు ఉంటుందని వెల్లడి
- ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన



**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలని వారిచేత సామూహిక ప్రయాణం చేయించారు. డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల్లో 72 వేల 489 ఓట్ల మెజార్టీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. 2014 చేసిన అభివృద్ధికి ప్రతిఫలాన్ని ఇచ్చారని, అభివృద్ధిని కాకాంక్షించే అత్యధిక మెజార్టీని ప్రజలు ఇచ్చారన్నారు. సుమాఉ 3600 మంది కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడ్డారని ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు. ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఏడాదికి 10 కోట్ల రూపాయలు నా సొంత నిధులు ప్రకటించానని మరో సారి గుర్తు చేశారు.మాట ప్రకారం ఆర్థిక సాయం కోరిన కార్యకర్తలకు 25 వేల రూపాయలు వంతున ఇస్తున్నానన్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు యువ నేత నారా లోకేష్ ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరక్టర్ కపిర శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## దిత్వాతుఫాన్‌ను సమీక్షించిన కలెక్టర్




**కావలి, డిసెంబర్2 ప్రభాతవార్త :** దిత్వా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో కావలి నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా మంగళవారం పర్యటించడం జరిగింది. తుఫాన్ కారణంగా నెలకొన్న పరిస్థితి ఆయన స్వయంగా పరిశీలించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అదికారులతో అత్యవసర సమావేవం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాటాలడుతూ దిత్వాతుఫాన్ కారణంగా జిల్లాలో మూడు నుంచి నాలుగురోజులు పాటు వర్షాలు కురవడం జరిగిందని కావలి,దగదర్తి, అల్లూరు, బోగోలు, జలదంకి మండలాల్లో వర్షపాతం అదికంగా నమోదైందన్నారు. అక్కడక్కడా వరినాట్లు దెబ్బతిన్నాయని తెలిపారు. దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీఓ సున్నీ వంశీక్రిష్ణ, అదికారులు పాల్గొన్నారు.

## నిందితుల ఇళ్ళు ధ్వంసం చేసిన స్థానికులు



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** నెల్లూరు నగర శివారులోని కల్లూరు పల్లిలో సంచలనం రేపిన సామాజిక కార్యకర్త పెంచలయ్య హత్య కేసులో ప్రధాన ముద్దాయి అయిన అరవ కామాక్షితో పాటు ఆమె అనుచరులకు సంబంధించిన ఆర్డిటి కాలనీలోని ఇళ్లను సోమవారం అర్ధరాత్రి స్థానికులు ధ్వంసం చేశారు. కామాక్షి చేసిన అరాచకాలు, చిన్న వయస్సు పిల్లలకు గంజాయి అలవాటు చేసి వారి జీవితాలను నాశనం చేస్తూ వచ్చిన లేడి డాన్ కామాక్షి, చివరకు అడ్డుకున్న పెంచలయ్యను హత్య చేయించడానికి స్థానికులు జీర్ణించుకోలేకపోయారు. విసుగు చెందిన బాధిత తల్లితండ్రులు, స్థానికులు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఆర్డిటి కాలనీలో కామాక్షికి చెందిన ఐదు ఇళ్లను నేలమట్టం చేశారు. కామాక్షి తమను అనేక ఇబ్బందులకు గురిచేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెను తమ ప్రాంతానికి రానివ్వబోమని స్థానికులు స్పష్టం చేశారు. కామాక్షి ఇంటితో పాటు ఆమె అనుచరుల ఇళ్లను కూడా నేలమట్టం చేశారు.

## రెవెన్యూ సిబ్బందితో వారాంతపు సమీక్ష : కమిషనర్



**నెల్లూరుకార్పోరేషన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది వారాంతపు లక్ష్యాలను ఖచ్చితంగా వసూళ్లు చేయాలని అలాగే సర్వీస్ రిక్వెస్ట్‌లు నిర్దేఇంచిన సమయంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు.రెవెన్యూ బకాయిలు, ఖాళీ స్థలాలు పన్ను వసూళ్లపై శ్రద్ద కనపరచి సత్వరమే వసూళ్ళకు చర్యలు చేపట్టాలని, బకాయిదారులకు నోటీసులు జారీ చేయాలని సిబ్బందిని అదేశించారు. నగరంలో భవనములు, డిఫామ్ పటాటలను కలిగిన ఇళ్ళకు ఆస్థిపన్ను ఇంకనూ విధించని వాటిని గుర్తించి ఆస్థిపన్ను పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్త డిప్యూటి కమీషనర్ చెన్నడు, టిపిఆర్ఓ వాసుబాబు, రెవెన్యూ ఆఫీసర్‌లు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో మంత్రి 'ఆనం' సుడిగాలి పర్యటన

- ఆత్మకూరు పట్టణసమగ్రాభివృద్ధికి ప్రణాళికలు
- డ్రైనేజీ , రహదారుల అభివృద్ధి నిరంతర ప్రక్రియ





**ఆత్మకూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపాల్టీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డులో మున్సిపల్ , రెవెన్యూ, ఊపంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు. పలు కాలనీల్లో స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు, స్థానిక నేతల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాల్టీలో జరగాల్సిన అభివృద్ధి చాలా ఉందని, ప్రణాళికా బద్ధంగా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. అన్ని వార్డుల్లో డ్రైనేజీ, రహదారుల వ్యవస్థ పటిష్టం కావాల్సి ఉందన్నారు. విస్తరించిన ఆత్మకూరు శివారు ప్రాంతాల్లో కనీసం రోడ్డు, డ్రైన్లు కూడా లేవన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. డ్రైనేజీల నిర్మాణానికి 2కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలు పెట్టనున్నా మన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రేనేజీ వ్యవస్థ ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి సోమశిల రోడ్డు వరకు నాలుగులైన్ల రహదారి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ 7రహదారుల ఏర్పాటుకఉ 27 కోట్లు మంజూరు చేశారన్నారు. అలాగే వీర్లగుడిపాడుకు రహదారి సౌకర్యం కల్పించి సంగం జాతీయరహదారితో అనుసంధానం చేసేలా బీరాపేరు వాగుపై 25 కోట్ల రూపాయలతో బ్రిడ్జ్ నిర్మాణం మంజూరైందన్నారు. త్వరలో పనులన్నీ ప్రారంభమవుతాయన్నారు. ఆత్మకూరు మున్సిపాల్టీ అభివృద్ధి కోసం నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖామంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకు కృషి చేస్తామని, ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్‌ని నిర్మూలించాలంటూ కధం తొక్కిన కామ్రేడ్స్







**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త–విద్య :** గంజాయి మూకల చేతిలో అత్యంత కిరాతకంగా హత్యగావించబడిన సిపిఎం పార్టీ నాయకుడు పెంచలయ్య మృతికి నిరసనగా, జిల్లాలో గంజాయి, డ్రగ్స్‌ను అంతమెందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ, ట్రేడ్ యూనియన్స్, విద్యార్థి సంఘాలు, కార్మికయూనిన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా బంద్ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. బంద్ సందర్భంగా మంగళవారం నగరంతోపాటూ జిల్లాలోని అన్నీ జూనియర్ కళాశాలల నిర్వాహకులు, పాఠశాలల నిర్వాహకులు, మాల్స్, వ్యాపార సముదాయల నిర్వాహకులు స్వచ్చందగా ముందుకు వచ్చి బంద్ కు సహకరించారు. తొలుత సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు ఎర్రజెండాలను చేతబూని నగరంలోని స్థానిక ఆత్మకూరుబస్టాండు నుండి కనకమహల్ సెంటర్ మీదుగా గాంధీవిగ్రహం వరకు భారీ ర్యాలని నిర్వహించారు. అనంతరం మానవహారాన్ని నిర్వహించి గంజాయి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం విఆర్‌సి సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా ఆర్టీసీ వరకు ర్యాలిని నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతు జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ఆ ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. నగరంతో పాటూ జిల్లాలో గంజాయి వాడకం పెరిగి పోయిందన్నారు. ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి మూకల చేతిలో పెన్నానది తీరగంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని, దీనిని నుండి కోలుకోకముందే తమ గంజాయిపై పోరాటం చేస్తున్న నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన పెంచలయ్యను గంజాయి నిర్వాహకులు అత్యంత కిరాతకంగా దారి కాచి కన్న కొడుకు ముందే కత్తులతో నిరికి చంపడం తీవ్ర విచారకరమన్నారు. ఈ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణం ఆర్ధికసాయం ప్రకటించాలని, కోరారు. నిందితులను న్యాయస్దానం ముందు హాజరు పరిచి కఠినంగా శిక్ష పడేలా చూడాలన్నారు. ప్రజల కోసం గంజాయి పై పోరాటాలు చేసిన తమ నాయకుడు పెంచలయ్యను కోల్పోవటం తీరని లోటు అని ఆవేదన వ్యక్తంచేశారు. సిపిఐ నాయకులు సిరాజ్ మాట్లాడుతు నగరాన్ని డ్రగ్స్, గంజాయి రహితంగా మార్చేందుకు ఎన్నో కార్యక్రమాలు చేసిన పెంచయ్యలను హత్య చేయటం దారుణమన్నారు. యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, జిల్లా వాసులు వీటిని ఉపేక్షిం చకూడదన్నారు. తమ పిలుపుమేరకు వందలాదిగా తరలివచ్చి బంద్‌ను విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే నిందితుల ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అరాచకాలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, దయాశంకర్, మస్తాన్‌బీ, రహీనా బేగం, షాహీనాబేగం, సిపిఐ నాయకులు లీలా, నాగేంద్ర, నాగేంద్రసాయి, స్త్రీవిముక్తి సంగటన నాయకులు కొండమ్మ, పసుపులేని యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలువాయి ప్రజల గొంతు కొయ్యేద్దు

**- తిరుపతి మాకొద్దు - బిసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్రయాదవ్**



**కలువాయి డిసెంబర్ 2 ప్రభాతవార్త** సుమారు 150 కిలోమీటర్లు దూరంలో వున్న తిరుపతి మాకొద్దు నెల్లూరే మాకు ముద్దు అని బిసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. కలువాయిని తిరుపతిలో కలిపేందుకు ప్రభుత్వ గజిట్ రిలీజ్ చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక గజిట్ విడుదల చేసేటప్పుడు ఆప్రాంత ప్రజల మనోభావలు,నైసర్గిక స్వరూపం ఖచ్చితంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది,ఇది పాలకులు,అధికారులు మరిచారా అని ఆయన ప్రశ్నించారు. ఏ పద్దతిలో కలువాయిని తిరుపతిలో కలుపుతారని ఆయన ప్రశ్నించారు.పెన్నానది బడ్డున వ్యవసాయం చేసుకునే వారిని తీసుకొని వెళ్లి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుపతిలో కలపడం దారుణమని ఆయన తీవ్రంగా ఖండించారు. కనీసం గ్రీవెన్స్‌దేకి వెళ్ళాలంటే పేద ప్రజలు 150 కిలోమీటర్లు తిరుపతికి వెళ్లాలా అని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. మండలంలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తున్న ఈదృశ్యాలను చూసిన ఆయన కలువాయి ప్రాంత ప్రజలతో మాట్లాడి సంఘీభావం తెలుపుతు భరోసా కల్పించారు.తాను సైతం గ్రామానికి వచ్చి ఈకార్యక్రమంలో తన వంత సహకారం అందిస్తానని తెలియజేశారు. ప్రభుత్వం ప్రజల క్షేమం కోరాలి గాని ప్రజల నాశనం కోరకూడదని ఆయన హితవు పలికారు.

## పెంచలయ్య హత్యకు వ్యతిరేకంగా బంద్‌లో పాల్గొన్న ఆర్‌పిఐ పార్టీ



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 24వ డివిజన్‌లో జరిగిన పెంచలయ్య హత్యకు వ్యతిరేకగా మంగళవారం కమ్యూనిస్టు పార్టీలతో పాటు ఆర్‌పిఐ పార్టీ మంగళవారం బంద్‌లో పాల్గొంది. స్థానిక గాంధీబొమ్మ నుండి ఆర్‌టిసి సెంటర్‌వరకు కొనసాగిన బంద్‌ర్యాలీలో ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షలు ఎస్‌కెమాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ముస్లింలు ఆదివాసులు గంజాయిబారిన పడకుండా ఉండేందుకు పెంచలయ్య పాటుపడ్డాడని కొనియాడారు. అలాంటి మంచి మనిషిని హత్య చేయడం సబబు కాదన్నారు. ఇలాగే గంజాయి ముఠాను వదిలివేస్తే వారి ఆగడాలు హెచ్చుమీరుతాయని పేర్కొన్నారు. దీని కారణంగానే బంద్ పాటించడం జరిగిందన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో ఆర్‌పిఐ పార్టీ నాయకులు చిట్టేటి శ్రీనివాసులు, కప్పోల ప్రమీల పట్టపు రంగారావు బత్తల మధుసూదన్ దుంపల సుబ్బారావు, ముసలి జయరాజ్ ఎస్‌కె.బాబు, ప్రకాష్‌యాదవ్ సందీప్ తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

## నారు మడులు దెబ్బతిన్న.. రైతులకు సకాలంలో సాయం కోరుతున్నారు



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** దిత్వా తుఫాన్ ప్రభావంతో తోటపల్లి గూడూరు మండలంలో గత మూడు రోజులుగా మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు పెద్దగా పంటలు నష్టపోకపోయినా, మండలంలోని కొన్ని గ్రామాల్లో నారు మడులు నీట మునిగి దెబ్బతిన్నాయన్న సమాచారం బయటకు వచ్చింది. నష్టం జరిగిన రైతులను వెంటనే గుర్తించి, అవసరమైన వారికి సబ్సిడీ ధరలో వడ్ల విత్తనాలు అందించాలని బీజేపీ మండల కిసాన్ మోర్చా నాయకులు మొద్దు శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రైతులు కూడా తమ నష్టాన్ని అధికారులు ప్రత్యక్షంగా గుర్తించి, రాబోయే విత్తనోత్సవానికి ముందే సకాలంలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. మళ్లీ ఇలాంటి వర్షాలు కొనసాగితే నారు మడులు మరింత ప్రభావితమయ్యే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అవసరమైన సాయం త్వరితగతిన అందించాలని గ్రామస్థులు అధికారులు కోరుతున్నారు.



## జాతీయస్థాయి పోటీలకు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎంపిక



**కోవూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కోవూరులోని సచివాలయం 2లో డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పి శ్యామ్. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి జట్టుకు ఎంపిక అయ్యారు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్‌స్టేడి యంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పో టీలో నెల్లూరు జిల్లా జట్టుకు ఎంపికై ఆటలో మంచి ప్రతిభకనబరిచి జాతీయ జట్టుకు ఎంపిక అయ్యా రు.డిసెంబర్ 8,9,10 తేదీల్లో గోవాలో జరిగే జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలలో శ్యామ్ పాల్గొంటు న్నా డు.ఈమేరకు శ్యామ్ ని కోవూరు ఎంపీడీవో శ్రీహరి రెడ్డి ప్రత్యేకంగా అభినందించి జాతీయ స్థాయి పోటీల్లో కూడా కోవూరుకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షి ంచారు. సహచర ఉద్యోగి జాతీ య స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉద్యోగులు శ్యామ్ ను ప్రత్యేకంగా అభినందించారు

## వామపక్షాల బంద్ విజయవంతం



**కోవూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త :** ప్రజానా ట్యమండలి కళాకారుడు పెంచలయ్య హత్యకు నిర సనగా వామపక్షాలు మంగళవారం చేపట్టిన బంద్ కోవూరులో విజయవంతమైంది ఈ సంద ర్భంగా నేతలు శేషయ్య మాట్లాడుతూ బందుకు సహకరి ంచిన వ్యాపారస్తులు దుకాణదారులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు గంజాయి మాఫియా ప్రశ్నిస్తే హత్యలు చేయడం ఎంతవరకు స బబు అన్నారు. గంజాయి మాఫియా ఈ విధమైన హత్యలు చేస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు ఆ కుటుంబానికి 50 లక్షల పరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు యువత భవిష్యత్తు కోసం నిజాయితీగా పోరాడిన పెంచలయ్యను హత్య చేయడం మంచి పద్ధతి కాదన్నారు ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకునే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆటపాటలతో కూడిన విద్యను అందించాలి



**కోవూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త.** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చి. దిద్దడమే కాకుండా వారికి ఆటపాటతో కూడినవిద్యను అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ శారద అన్నారు కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్ళకూరు కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా ఆమె అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు ప్రభుత్వం అందించిన టీవీల ద్వారా చిన్నారులకు పలు ఆకట్టుకునే అంశాలపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు ఫోన్లో ఉన్న నెట్ ద్వారా టీవీకి అనుసంధానం చేసుకొని తద్వారా చిన్నారులకు ఆకట్టుకునే అంశాలను దృశ్య శ్రావణ ద్వారా అందించాలన్నారు ప్రాజెక్టు పరిధిలో టీవీలు ఇచ్చిన 90 అంగన్వాడి కేంద్రాలు ఇదే పద్ధతిని కొనసాగించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు

## మిగిలిన పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త** :కోవూరు లోని ఆర్డబ్ల్యూఎస్ సబడివిజన్ కార్యాల యంలో మంగళవారం సబ్ డివిజన్ పరిధి లోని ఐదు మండలాలకు సంబంధించిన ఏఈ లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ జి రెడ్డయ్య మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం కింద చేపడుతున్న పనులలో మిగిలిన వాటినిమరింత వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఐసిడిఎస్ శాఖకు సంబంధించి మంజూరైన పనులు నూరు శాతం పూర్తయ్యేలా చొరవ చూపిన ఏ ఈ లను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు కోవూరు సబ్ డివిజన్ డి ఈ సారథ్యంలో వేగవంతంగా పనులు సాగు తున్నా యని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు అనంతరం ఆయన ఏఈల వారీగా పనితీరుపై సమీక్షి ం చారు ఈ కార్యక్రమంలో డి ఎం శ్రీనివాసులు ఏఈలు ఉన్నారు

## నేడు రైతన్న మీకోసం సుస్థిర ప్రణాళిక సదస్సులు



**కోవూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం భాగంగా బుధవారం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలలో రైతులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత తెలిపారు ఈ సందర్భంగా కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతులతో పాటు శాస్త్రవేత్తలు మహిళా రైతు గ్రూపులు ఆదర్శ రైతులు అందరూ పాల్గొని రానున్న ఖరీఫ్ రబీ సీజన్ కు సంబంధించి సుస్థిర సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలన్నారు రైతుకు వ్యవసాయం లాభసాటిగా ఉండేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టాలో సమగ్రమైన ప్రణాళికలు ఈ సందర్భంగా రూపొందించాలన్నారు వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు

## 5న అన్ని పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

**కలిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త ;** ఈనెల 5వ తారీకున ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులతో సమావేశం నిర్వహించాలని ఈ కార్యక్రమానికి ఆయా పాఠశాల పరిదిలో కేటాయించిన నాయకులు, సర్పంచిలు హాజరుకావాలని కలిగిరి మండల అభివృద్ధి అధికారి ప్రత్యూష ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 5వ తేదీ అన్ని పాఠశాలలో ఈకార్యక్రమం తప్పని సరిగా నిర్వహి ంచాలన్నారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్దుల విధ్యాభ్యాసం, వారి హాజరు, వారి ప్రవర్తన,పాఠశాల హాజరు, ఇళ్లవద్ద పిల్లలచదువులపై తల్లిదండ్రుల దృష్టి వారి అవసరాలు మొదలగు వాటి విషయంలో తల్లి దండ్రులు, ఉపాద్యాయులు ప్రత్యేక దృష్టి అనేవిషయాలపై చరించడం జరుగుతుందని ఈ కార్యక్రామానికి నాయకులు, ప్రతి తల్లిదండ్రి తప్పక హాజరుకావాలన్నారు.

## దుంపవారిపల్లి, మాసాయిపేట గ్రామాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని దుంప వారిపల్లి మాసాయిపేట వెంకట్రావుపల్లి దుర్గంపల్లిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొండరాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్య ంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ ఇప్పటికే 10 వేల సంతకాల సేకణ కార్యక్రమం జరిగిందని, అలాగే ప్రజలలో మంచి స్పందన లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ నాయకులు అయితేనేమి కార్యకర్తలు అయితేనేమి గ్రామాలలో మంచి ఉత్సాహం చూపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మోడీ రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కి భాస్కర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు యు.గురవయ్య, వైఎస్సార్‌సీపీ పరిశీలకులు ప్రదీప్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏడు కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరు అరెస్టు



**కొడవలూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని నార్త్‌రాజుపాలెం పరిదిలో గం డవరం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అక్రమంగా గంజాయిని తరలి స్తున్న ఇద్దరిని మంగళవారం అరెస్టు చేసి వారి వద్దనుంచి ఏడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు కొడవ లూరు సిఐ సురేంద్రబాబు తెలిపారు. జిల్లా ఎస్‌పి డాక్టర్ అజిత్ వెజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య పర్యవేక్షణలో రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీల చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గండవరం బ్రిడ్జివద్ద అనుమా నాస్పదంగా ఇద్దరు వ్యక్తులను విచారించగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిగా గుట్టు బయట పడింది. వారి వద్ద ఉన్న ఏడికేజిల గంజాయి స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వీరు తెలంగాణ రాష్ట్రం బద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలంసారపాక గ్రామానికి చంఎదిన బక్కి చినరాజు, బక్కి లక్ష్మీ బార్య భర్తలుగా గుర్తించారు. వారిని అరెస్టు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్‌పి అభినందించి రివార్డు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు విడవలూరు, ఎస్ఐలు కోటిరెడ్డి, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉర్దూ టీచర్ నియామకం కొరకు దరఖాస్తు



**ఇందుకూరుపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని పల్లెపాడు గవర్నమెంట్ హైస్కూల్లో ఉర్దూ టీచర్ నియామకానికి మండలంలోని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈఓ సునీల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు అప్లికేషన్‌తో పాటు క్వాలిఫికేషన్ సర్టిఫికేట్, టెట్ మార్క్స్, బ్యాంకు వివరాలు, నివాస వివరాలు డిసెంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటలకు మండల విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

## అర్హత గల ఇన్‌స్ట్రక్టర్ల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** నెల్లూరు అర్బన్ మండలంలో విధులు నిర్వహించే నిమిత్తం తాత్కాలిక ప్రాతిపదికన అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం చేపడుతున్నామని ఎంఈఓ బి.తిరుపాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో 5 నెలల పాటు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అకాడమిక్ మార్కులు 75శాతం, ప్రొఫెషనల్ మార్కులు 25 శాతం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. తెలుగు-4, హిందీ -4, ఎస్ఎస్-1, బయాలజీ-1 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 5వ తేదీ లోపు నెల్లూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. వివరాలకు ఎంఈఓ నెల్లూరు 9490142477 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నేతాజీ నగర్‌లో అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు పరిశీలన



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ డివిజన్ నేతాజీ నగర్‌లో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగు తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్ పను లను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు 33వ డివిజన్ అభివృద్ధికి 3.5 కోట్ల రూపాయలు కేటాయిం చినట్లు ఆయన తెలిపారు. ఈ డివిజన్‌లో ఎక్కువగా పేద, సామాన్య ప్రజలు నివసిస్తున్నందున వారి అవసరాలకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవన్‌ను నిర్మిస్తున్నామని, చిన్న కార్యక్రమాలకు, ప్రజా అవసరాలకు ఈ భవన్ ఎంతో దోహదపడుతుందని గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమానంగా ప్రాముఖ్యతనిస్తూ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహకారంతో నెల్లూరు రూరల్‌లో ఎన్నడూ లేని అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర నాయకత్వానికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీలు మన్నెం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, 33వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, సహ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంటు



**కందుకూరు డిసెంబరు 2, ప్రభాతవార్త :** కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాల పర్యవేక్షణాధికారిణిగా డా॥ పి.ఇంద్రాణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గత వారంలో ఆమెను ఈ వైద్యశాలకు సూపరింటెండెంటుగా నియమించిన విషయం పాఠకులకు విదితమే. ఈ నేపధ్యంలో ఇప్పటివరకు సూపరింటెండెంటు బాధ్యతలు నిర్వహించిన డా॥ శకుంతల నుంచి ఆమె అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా డా॥ ఇంద్రాణి మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన సేవలు సత్వరమే అందించెందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానని ఆమె తెలిపారు. ఇందుకు సహకరి ంచాల్సి ందిగా ఆమె ప్రజలకు వైద్యసిబ్బందికి విజ్ఞప్తిచేశారు.

## జన్మదినం సందర్భంగా దప్పట్లు పంపిణీ

**కావలి,డిసెంబర్2 ప్రభాతవార్త :** ప్రియదర్శిని మహిళా మండలి ఆధ్వర్యంలో తోట రేవంత్‌కుమార్, తేజశ్వని దంపతల కుమారుడు వెంటకశివ దరణీష్ జన్మదినం సందర్భంగా మంగళవారం కావలి మున్సిపాలిటి పరిధిలోని పెంకుల ప్యాక్టరీ గిరిజన కాలనీలో నివసించే వృద్దులకు, నిరుపేదలకు దుప్పట్లు, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మండలి అద్యక్షురాలు ఖార్‌బి. సెక్రటరీ బాష,గుడ్‌మెస్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ సోమిశెట్టి బ్రహ్మయ్య, సచివాలయం అడ్డిన్ వినోద్, హెచ్‌ఎంల, ఆర్‌పి కామాక్షి తదితరులు పుట్టినరోజు శుభాకంక్షలు తెలిపారు.

## తల్లిదండ్రుల సంరక్షణ చట్టం అమలుచేయాలి



**కావలి,డిసెంబర్2 ప్రభాతవార్త :** తల్లిదండ్రుల సం రక్షణ చట్టం అమలు చేయాలని దళిత సం ఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొ న్నారు. స్థా నిక ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి తు ఫాన్ సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్బంగా మల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో తల్లిదండ్రులు అస్థులను వ్రాయించుకొని తల్లిదం డ్రులను బయటకు గెంటివేస్తారని తెలిపారు. ఇలాంటి వారిని ప్రభుత్వం శిక్షించా లనితెలిపారు. 2007 ప్రకారం ఎవరైనా నిరాదా రణకు గురిచేసిన ఆస్థులు వ్రాయించుకొని బటకు గెంటివేసినట్లు నిర్ధారణ అయితే 10సంవత్సరాలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఇలాంటి చట్టాలను అమలు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం పేర్కొనిసమర్పించారు.ముక్కు సుబ్బారావు, హరిబాబు, తిరుపతి పాల్గొన్నారు.

## వైకాపా నేత సహోదరని పరామర్శించిన మాజీ మంత్రి



**కొడవలూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం వైకాపా గ్రామ అద్యక్షులు కొడవలూరు మోహన్‌రావు సహోదరి పద్మావతి నెల్లూరులోని నారా యణ హస్పిటల్‌లో శస్త్రచికిత్స చేయిం చుకొని విశ్రాంతి తీసుకొంఉటన్న ఆమెను మాజీ మంత్రివైసిపి రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శిం చారు. బాధితురాలికి అందుకొన్న వైద్యసేవ లపై మాజీ మంత్రి వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట మాజీ ఛైరెమన్ వైకాపాజిల్లా పార్టీ అధ్యక్షులు వీరి చలపతిరావు కలరు.

## జాతీయ సేవా పథకం కింద రక్తదాన శిబిరం



**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో డీఎస్సీ చివరి సంవత్సం చదువుతున్న విద్యార్థినీ, విద్యా ర్థులు గ్రామీణ పని అవగాహన కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం కింద ప్రత్యేక జాతీయ సేవా శిబిరంలో జాతీయ సేవ పథక అధికారిణి అధికారులు డాక్టర్ ఎన్.సునీత, పి.వెంకటేశ్వర్లు, భారత రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం స్వచ్ఛంద సేవకులు గండిపాలెం గ్రామంలో జడ్పీ హైస్కూ ల్‌లో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 59 మంది విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన వ్యవసాయ కళాశాలకు ప్రశంసా పత్రాన్ని అందించడంతో పాటు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణ రెడ్డికి, జాతీయ సేవ పథక అధికారిణి డాక్టర్ ఎన్.సునీతకి దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి .గోపికృష్ణ, డాక్టర్ జి.రఘునాథరెడ్డి, డాక్టర్ ఏవీఎస్ దుర్గా ప్రసాద్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాసంశెట్టి రవీంద్ర, డాక్టర్ ఎం.బాలభారతి, డాక్టర్ గిరి నాగ హరీష్, సందీప్ పాల్గొన్నారు.

## జిల్లా బంద్‌కు స్త్రీవిముక్తి సంఘటన మద్దతు



**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాత వార్త-విద్య :** గంజాయి మూకల దాష్టిక ంలో మృతి చెందిన పెంచలయ్య ఆత్మకు శాంతి కలగాలని, పెంచల య్యను అతికిరా తకంగా హత్యచేసిన ముద్దాయిలను కఠిన ంగా శిక్షించాలని స్త్రీవిముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి.కొండమ్మ పేర్కొ న్నారు. మంగళవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా బంద్‌కు స్త్రీవిముక్తి సంఘటన, ఎఐఎఫ్‌టియూ(న్యూ) లు మద్దతు పలికాయి. అనంతరం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ వద్ద నిర్వహించిన ఆందోళణలో నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రాను మార్చుతామని హీమి ఇవ్వటం జరిగిందని, అయితే ప్రస్తుతం జిల్లాలో గంజాయి అమ్మేవాళ్లు, గంజాయిని సేవించే వాళ్ల చేసే క్రూరమైన చర్యలు ప్రజలను కలవర పెటుతుందన్నారు. గంజాయి యువతను నిర్వీర్యం చేస్తుందని, వెంటనే దీనిని అరికట్టాలని కోరారు. గంజాయి ముఠా అత్యంత దారుణంగా హత్యచేసిన పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొవాలని కోరారు. ఈ హత్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సండే మార్కెట్ కమిటి నాయకులు శరవణ్, సెంధిల్ కుమార్, వడివేలు, నాగరాజు, హరి, పసుపులేటి యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌కు ప్రసన్న చలపతిరావు



**కొడవలూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** సెప్టెంబర్ 20న మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ డిసిఎంఎస్ ఛైర్మెన్ వైసిపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు మరో 18మంది వైసిపి నాయకులపై నమోదైన కేసులో బెయిల్ మంజూరైన నేపధ్యంలో కోర్టు ఆదేశాల మేరకు కొడవలూరు పోలీస్‌స్టేషన్‌కు హాజర య్యారు. పోలీసుల సమక్షంలో సంతకాలు చేశారు. వీరితోపాటు వైకాపా మండల అధ్యక్షులు చిమాట శేషగిరి, నాయకులు కొండా శ్రీనివాసులురెడ్డి, కరీముల్లా కలరు.

## అరవ కామాక్షి పక్కాగా టీడీపీకి చెందిన వ్యక్తి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టీకరణఅయినా కామాక్షి వైయస్సార్‌సీపీకి చెందిందంటు న్నారు అలా మా పార్టీకి మసి అంటించాలని చూస్తున్నారుసీఎం చంద్ర బాబు సైతం నిస్సిగ్గుగా అవే మాటలు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపణనెల్లూరులోని వైయ స్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వంపై పెల్లుబికిన ప్రజాగ్రహం కామాక్షి ఇల్లు కూల్చివేత ప్రజా అసహనానికి నిదర్శనం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టీకరణ ప్రశాంతతకు నెల్లూరు మారుపేరు ఈ స్థాయి హత్యలు చూడడం ఇదే ప్రథమం పెంచలయ్య హత్యపై టీడీపీ ద్వంద్వ ప్రమాణాలు ఆపాలి

**: తేల్చి చెప్పిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి** నెల్లూరులో గంజాయి డాన్ అరవ కామాక్షి పక్కాగా టీడీపీకి చెందిన వ్యక్తి అని, ఆ పార్టీ ఎమ్మెల్యేనే ఆమెకు అండగా ఉన్నారని, ఆ మేరకు అనేక ఫోటోలు కూడా ఉన్నాయని వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. అయినా కామాక్షి వైయస్సార్‌సీపీకి చెందిందంటున్నారని, అలా తమ పార్టీకి మసి అంటించాలని చూస్తున్నారని ఆయన ఆక్షేపించారు. చివరకు సీఎం చంద్రబాబు సైతం నిస్సిగ్గుగా అవే మాటలు మాట్లాడుతున్నారని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఏం మాట్లాడారంటే : అందుకే కామాక్షి ఇల్లు కూల్చారు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. నెల్లూరులో అరవ కామాక్షి ఇల్లు కూల్చివేత ప్రజల అసహనానికి ఒక నిదర్శనం. ఒక హంతకురాలి ఇంట్లో 25 కేజీల గంజాయి దొరికిందంటే, ఆమెకు అధికార పార్టీ అండ ఉన్నట్లు కాదా? ఇంకా అది ఇంటలిజెన్స్ వైఫల్యం కాదా?. అయినా సీఎం చంద్రబాబు వైయస్ఆర్‌సీపీపై నెపం నెట్టుతున్నారు. కామాక్షి మా పార్టీకి చెందిందని నిస్సిగ్గుగా చెబుతున్నారు. పెంచలయ్య హత్యపై ఇటీవల సీఎం ఒక బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఇది అత్యంత హేయం.

**రాష్ట్రంలో చెలరేగుతున్న డ్రగ్స్ మాఫియా :**
రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోవడం వల్ల ప్రజలకు రక్షణ లేకుండా పోయింది. నెల్లూరులో మాదకద్రవ్యాల వ్యతిరేకంగా పోరాడిన సామాజిక ఉద్యమకారుడు పెంచలయ్య హత్య ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. చెడు అలవాట్ల నిర్మూలన కోసం పెంచలయ్య అనేక కార్యక్రమాలు నిర్వహించగా, వాటిని సహించలేని గంజాయి, డ్రగ్స్ మాఫియా దారుణంగా హత్య చేసింది.తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలిస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు 550 రోజులు పూర్తైనా ఆ పని చేయలేదు. పైగా పరిస్థితి మరింత దయనీయంగా మారింది. డ్రగ్స్ స్మగ్లర్లకు చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

**ప్రభుత్వంపై ప్రజల్లో అసహనం :** పెంచలయ్య హత్యలో ప్రధాన నిందితురాలు అరవ కామాక్షి ని పోలీసులు అరెస్టు చేసి సోదాలు జరపగా, ఆమె ఇంట్లో 25 కేజీల గంజాయి బయటపడింది. ఆమె టీడీపీ నేతల అండతోనే ఇదంతా చేసిందనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒకవేళ ఈ గంజాయి నిజంగా వైయస్ఆర్‌సీపీ వాళ్లది అయితే అమ్మే ధైర్యం వారికి ఉంటుందా?చివరకు ప్రజలు స్వయంగా కామాక్షి ఇల్లు కూల్చివేశారంటే మీ ప్రభుత్వంపై నమ్మకం పోయింది అని సందేశం కాదా? కామాక్షి ఇంట్లో గంజాయి ఉన్నట్లు తెలుసుకున్న స్థానికులు ఆగ్రహంతో ఆమె ఇంటిని కూల్చివేయడం ప్రజల్లో పెరిగిన అసహనానికి నిదర్శనం. ఈరోజు కామాక్షి ఇల్లు కూల్చారు. రేపు మీ ప్రభుత్వాన్నే కూల్చేస్తారు. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోండి బాబూ

**టీడీపీ ద్వంద్వ ప్రమాణాలు :** బంద్‌కు ముందు మద్దతు.. ఆ తర్వాత అడ్డుకోవడం. ఇది టీడీపీ రెండు కళ్ల సిద్ధాంతం. ద్వంద్వ ప్రమాణాలు. డిసెంబర్ 2న నెల్లూరు బంద్‌కు టీడీపీ, వైయస్ఆర్‌సీపీ, సీపీఐ, కాంగ్రెస్‌లు మద్దతు తెలిపినట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ప్రకటించారు. తీరా బంద్ సందర్భంగా ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ర్యాలీ నిర్వహిస్తే పోలీసులతో అడ్డుకోవడం ఏమిటి? ముందుగా మద్దతు ఇచ్చి తరువాత వెనక్కి తగ్గడం టీడీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం కాదా? పోలీసులు ఎందుకు భయపడుతున్నారు? టీడీపీ ప్రభుత్వం రౌడీషీటర్లకు అండగా ఉండటంతో అరాచకాలు పెరిగిపోతున్నాయి. డ్రగ్స్ కేసులో పోలీసులు అరెస్టు చేస్తే వెంటనే ఎమ్మెల్యేల ఆఫీసుల నుంచి ఫోన్లు వెళ్తున్నాయి. కేసుల తీవ్రత తగ్గించి, నిందితులను వదిలివేయడం, అమాయకులను ఇరికించే పరిస్థితి నెలకొంది. పోలీసులు ఆత్మరక్షణ కోసమే కాల్పులు జరపాల్సిన స్థితి వచ్చింది. ఇది ఎంత దారుణమో పోలీసులే ఆత్మపరిశీలన చేసుకోవాలి.పోలీసులు నిద్ర లేచింది మొదలు ప్రతిపక్షంపై కేసులు పెట్టడానికి మాత్రమే పని చేస్తున్నారు. డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు లేవు.

**ప్రజలు తిరగబడ్డారు. ఇక మౌనం పాటించరు :** పెంచలయ్య హత్యకు నిరసనగా ప్రజలు చేపట్టిన బంద్‌కు వైయస్సార్‌సీపీ మద్దతు ప్రకటించింది. అంతే కాకుండా పెంచలయ్య కుటుంబానికి మా పార్టీ పూర్తి అండగా ఉంటుంది. ఇవాళ్టి (మంగళవారం) బంద్ విజయవంతం కావడం ప్రజలు ఈ ప్రభుత్వంపై తిరగబడ్డారని చెప్పడానికి నిదర్శనం.పెంచలయ్య సమాజహితం కోసం పని చేశాడు. అలాంటి వ్యక్తిని హత్య చేయడం అత్యంత దుర్మార్గం. ఇవన్నీ చూస్తుంటే.. టీడీపీ కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజలు తిరగబడ్డారని, వారు ఇక మోనం వహించరని అర్థమవుతోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## నేడు రైతన్న మీ కోసం



**వింజమూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని గుండెమడగల గ్రామంలో రైతన్న మీ కోసం కార్య క్రమం బుధవారం నిర్వహించబడుతుందని మండల వ్యవసా యాధి కారి ఏ.వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొని రైతుల నికర ఆదాయం, పెరుగుటకు వర్క్ షాపు నిర్వహిస్తారన్నారు. వ్యవసాయ సాంకేతిక సుస్థిర, సమగ్ర వ్యవసాయ ప్రణాళిక చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వర్షాలకు చిద్రమైన రహదారి

**వలేటివారిపాలెం డిసెంబరు 2, ప్రభాతవార్త :** మండలంలోని 167బి జాతీయ రహదారి నుంచి కాకర్లపాలెం వరకు గల రహదారి వర్షాలకు చిద్రమైంది. అడుగడుగునా గుంతలు పడి వర్షపు నీరు నిలిచిపోయింది. సుమారు 1.5 కి.మీ దూరంగల ఈ రహదారికి గతంలో వేసిన కంకర అంతా లేచిపోయింది. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రజలు ఈ దారినే మండలకేంద్రంకు రావాల్సి ఉంది. దీంతో అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా డీలరు ఎన్ కొండలరావు కోరుతున్నారు.

## ఈ నెల 4న డిడివో ఆఫీసు ప్రారంభం

**కందుకూరు డిసెంబరు 2, ప్రభాతవార్త :** 4న కందుకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాన్ని విప్పగుంట రోడ్‌లోని డ్వామా కార్యాలయ ప్రాంగణంలోకి మారుస్తున్నారు. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు డిడివో కె.కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరుకావల్సిందిగా ఆయన అధికారులుకు అనధికారులుకు విజ్ఞప్తిచేశారు.

## వృద్ధుల ఆశ్రమంలో అల్పాహారం ఏర్పాటు



**కలువాయి డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కలువాయిలోని ఆర్యదయానంద వృద్ధుల ఆశ్రమం నందు సేవా దృక్పదంతో గ్రామానికి చెందిన మునమాల అజయ్‌రెడ్డి ఆద్వర్యంలో వృద్దుల ఆశ్రమంలోని వృద్దులకు మంగళవారం అల్పాహారం ఏర్పాటు చేశారు. అదే విధంగా అల్పాహారంతోపాటు దుప్పట్లు, టవల్స్, పండ్లు, పలురకాల తిను బండారాలను ఆశ్రమంలోని వృద్దులందరికి అందజేశారు. ఈకార్యక్రమంలో అజయ్‌కుమార్‌రెడ్డితోపాటు తన స్నేహితులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం



**బిట్రగుంట డిసెంబర్ 2 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు జాతీయ కాలుష్య నివారణ దినోత్స వంను పురస్కరించుకొని సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఆర్ ఎంబీఏ డిపార్ట్మెంట్లో సీనియర్ అధ్యాపకులైన బి. శ్రీకాంత్ రెడ్డి పాల్గొని జాతీయ కాలుష్య నివారణ చర్యలు గురించి బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్స రం డిసెంబర్ 2వ తేదీన జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్స వాన్ని జరుపుతున్నారనీ, పెరుగుతున్న కాలుష్య స్థాయిలు, వాతావరణ ముప్పులు, ఆరోగ్య ప్రమాదాలు, తరచుగా జరిగే పర్యావరణ సంఘటనలపై అవగాహన కల్పిస్తూ దీనిని నిర్వహిస్తున్నారనీ తెలిపారు. ఇంకా మాట్లాడుతూ విషపూరితమైన గాలి, కలుషిత నీరు, వ్యర్థాల సమస్యలతో పోరాడటాన్ని ఇది హైలెట్ చేస్తుంది. పర్యావరణ ప్రాముఖ్యతను చెప్తూ ప్రతి ఏటా జరుపుతున్నారు. ప్రాణాలను రక్షించడానికి, పరిశుభ్రమైన అలవాట్లతో పాటు మరెన్నో అవలంబించడానికి ఇది పిలుపునిస్తుంది. మరి దీనిని ఇండియాలో నిర్వహించడానికి ప్రధాన కారణాలు ఏంటి? ప్రాముఖ్యతలు, ఇంట్రెస్టింగ్ విషయాలు గురించి ఉదాహరణలతో వీడియో రూపంలో విద్యార్థిని విద్యార్థులకు చూపించారు.సివిల్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు మాట్లాడుతూ పర్యావరణ భద్రత, ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి భారత ప్రభుత్వం పౌరులు, పరిశ్రమలు కాలుష్య నివారణపై స్థిరమైన పద్ధతులు ప్రేరేపించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ల ప్రోత్స హించడ తగ్గించడం, సౌర, జీవ ఇంధనం, విద్యుత్ రవాణాను ప్రోత్స హించిప్రజా భాగస్వామ్యంను భారీ అవగాహనపై ప్రచారాలు, పాఠశాలల భాగస్వామ్యం అయ్యేలా చూసుకోవాలి కోరారు. తదనంతరం పై కార్యక్రమం మీద నిర్వహించిన ఎస్సే రైటింగ్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్వీ రమణారెడ్డి, ఐ క్యు ఏసి అధ్యక్షులు డాక్టర్ బి.సత్యనారాయణ రెడ్డి, సివిల్ డిపార్ట్మెంట్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

## పెంచలయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి :

## సిపిఎం డిమాండ్



**మనుబోలు డిసెంబర్ 2 ప్రభాతవార్త :** గంజాయి ముఠా చేతిలో హత్యకు గురి అయిన పెంచ లయ్య హత్యకు నిరసనగా సిపిఎం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మనుబోలు మండల శాఖ ఆద్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని పాఠశాలల మూత వేయించి నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహిం చారు. సిపిఎం నాయకులు సిపిఎం మండల కార్యదర్శి దేవ దానం మాట్లాడుతు గంజాయి వ్యాపారానికి వ్యతిరేఖంగా ముపతకు బానిసలు కావద్దని అవగాహన కల్పిస్తు ఉన్నందున గంజాయి ముఠా సభ్యులు సిపిఎం నాయకుడు పెంచలయ్యను అతికిరాతకంగా హత్య చేయడం జరిగిందన్నారు. ఇద్దరు పిల్లల్ని స్కూటిలో ఎక్కించుకొని స్కూల్ నుండి ఇంటికి తీసుకెళుతున్న సమయంలో ఎదురుగా వాహనంతో ఢీకొట్టడంతో పెంచలయ్య ఇద్దరు పిల్లలు రోడ్డుపై పడిపోవడంతో పిల్లలను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్న పెంచలయ్యపై గంజాయి ముఠా కత్తులతో,గొడ్డళ్ళతో దాడి చేయడం జరిగింది. పెంచలయ్య భార్య ఇద్దరు పిల్లలు అనాధలు అయ్యారని వెంటనే ప్రభుత్వం వారి కుటుంభానికి నష్టపరిహారం అందజేసి వారి పిల్లలను చదివించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పోలీసు యంత్రాంగం పెంచలయ్యను హత్య చేసిన ముఠా సభ్యులను కఠినంగా శిక్షించాలని ,గంజాయి డ్రగ్స్ అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాలు పాల్గోన్నారు.

## మొక్కలు నాటిన దివ్యాంగులు



**కావలి,డిసెంబర్ 2 ప్రభాతవార్త :** అంతర్జాతీయ దినోత్స వాన్ని పురష్కరించుకొని కావలి మున్సి పాలిటి ముసునూరు కాలనీలో వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రదాన కార్యదర్శి మండవ వెంకట్రావు ఆద్వర్యంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని చంద్రబాబునాయుడునగర్, రైల్వేగేట్‌నుంచి రాంనగర్ వరకు నాటారు. వెంకట్రావుమాట్లాడుతూ ప్రతి ఏడాది దివ్యాంగులఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిబోయిన శ్రీనివాసులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థాలపై చర్యలు ఏవీ..?



**దగదర్తి, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** దగదర్తి మండల పరిధిలోని కేకేగుంట సున్నపుబట్టి గ్రామస్తులు సోమవారం సున్నపుబట్టి సెంటర్లో విలేకర్లతో మాట్లాడుతూ చాలా నెలలుగా చికెన్ వ్యర్థ పదార్థాలు లారీల్లో, వ్యానుల్లో గ్రామాల మీదుగా తరలిస్తున్నారని తెలిపారు. ఈ వ్యర్థ పదార్థాలను దగదర్తి సున్నబట్టి కేకేగుంట గ్రామీణ ప్రాంతాల మీదుగా తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారా లేక తెలియదా అని ప్రశ్నించారు. భరించలేని దుర్వాసన వస్తుండడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం చికెన్ వ్యర్థ పదార్థాలు ఉదయం రెండు లారీల్లో సున్నపుబట్టి సెంటర్ కొత్తపల్లి కౌరుగుంట మీదుగా వెళ్ళాయని తెలిపారు. భరించలేని దుర్వాసన భరించలేకపోయామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని నిలుపుదల చేయాలని కోరారు. ఈ తంతు ఎప్పటి నుంచో జరుగుతున్నా చూసి చూడనట్లు వదిలేయడం మంచిది కాదని అన్నారు. వాటిని నియంత్రించాల్సి న అవసరం ఉందని అన్నారు. వాహనాలు వెళ్ళిన గంటల వరకు చికెన్ వ్యర్థ పదార్థాలు వాసన పోవడం లేదని తెలిపారు. గతంలో కూడా ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. మండల అధికారులు ఈ విషయంపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర వినియోగదారుల మానవ హక్కుల రక్షణ ఫోరం రాష్ట్ర అధ్యక్షులకి లిఖిత పూర్వకంగా తెలియజేశామని చెప్పారు. ఏపీసీహెచ్ఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఈ విషయాన్ని మండల అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని న్యాయం జరగని పక్షంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## 1,471 కోట్ల విలువైన ఉచిత వైద్య సేవలు- మోడీ ప్రభుత్వ సంకల్పం



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన(పీఎంజేఏవై) ను 70 సంవత్సరాల పైబడిన పెద్దల వరకు విస్తరించడం తమ ప్రభుత్వపు సేవాభావానికి ప్రతీక అని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి అన్నారు. కేవలం ఒక సంవత్స రంలోనే 7 లక్షలకు పైగా చికిత్సలు అందించి, 1,471 కోట్ల విలువైన వైద్య సేవలను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. మా నీతి- సూత్రాలైన సబ్కా సాథ్, సబ్కా వికాస్ కు ఇది నిదర్శనం అని తెలిపారు. ముఖ్యంగా వృద్దులకు అధిక ఆరోగ్య ఖర్చులు భారమవుతాయనే పరిస్థితిని పీఎంజేఏవై పూర్తిగా మార్చిందన్నారు. పెద్దల ఆరోగ్యం, భద్రతకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. భవిష్యత్తులో మరింత మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందేలా కృషి చేస్తామని రాజేశ్వరి తెలిపారు.

## ఎఫ్ఎల్ఎన్ సర్వేను పరిశీలించిన ఎంఈఓ



**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.వెంక టేశ్వర్లు మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల మాసాయిపేట మెయిన్ పాఠశాల నందు జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను పరిశీలించారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలోని అన్ని పాటశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ సర్వే నిర్వహించబడుతుందని ఈ ఫౌండేషన్ల్ లిట్రసి న్యూమెరేసీ సర్వేకు ఇనెస్పెక్టర్గా సీఆర్ఎంటీలను, డైట్ స్టూడెంట్స్‌ను క్లస్టర్ టీచర్లను నియమించడం జరిగిందని తెలియజేశారు. ఎఫ్ఎల్ఎన్ సర్వేను సమర్ధవంతంగా ఉదయం 9 నుండి సాయంత్రం 4గంటల వరకు పాఠశాలలో త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్స్పెక్టర్లకు తెలియజేశారు.

## కౌశలం ఆన్‌లైన్ పరీక్షల పరిశీలన



**వింజమూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతలో నైపుణ్యం పెంపు, ఉపాధి కల్పన కొరకు కౌశలం పేరుతో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ పరీక్షలను మంగళవారం ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కౌశలం కార్యక్రమానికి సంబంధించిన డిసెంబర్ 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వార్డు సచివాలయ పరిధిలోని నిరుద్యోగుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా సచివాలయ సిబ్బంది సేకరించడం జరిగింది. వీరికి ఉపాధి కల్పన లక్ష్యంగా వీరిలోని సామర్థ్యాన్ని గుర్తించుటకు సచివాలయం పరిధిలోనే ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ జారీ చేయడం జరిగింది. డిసెంబర్ 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11గంటల నుండి 12oటల వరకు 3 గంటల నుండి 4గంటల వరకు రెండు స్లాట్లలో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వింజమూరు మండలంలోని 11 సచివాలయాలలో ప్రతి రోజు సచివాలయంకి ఇద్దరు చొప్పున 5 రోజులలో 110 మందికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వింజమూరు- 2, వింజమూరు-5 సచివాలయాలలో జరుగుతున్న పరీక్షను పరిశీలించారు. సచివలయంలోని కంప్యూటర్ల ద్వారా నిరుద్యోగులు ఈ పరీక్షకు హాజరై తమ ప్రతిభను గుర్తించి వీరికి వివిధ ప్లాట్ ఫార్మ్‌లలో ఉపాధి కల్పించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. నిరుద్యోగులు పరీక్షకు హాజరై, రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారని తెలిపారు.

## గిరిజనులకు భోజన, వసతి కల్పించిన టిడిపి నాయకులు



**ముత్తుకూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** దిత్వా తుఫాన్ నేపథ్యంలో పనులు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనలతో టిడిపి మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత మండల అధ్యక్షుడు రాగాల శివకృష్ణలు భోజన వసతి కల్పించారు. మంగళవారం ముత్తుకూరు మండలం చలివేంద్ర తుఫాన్ షెల్టర్‌లో 100 మంది గిరిజనులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాసులు, ముత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య హత్యకు

## నిరసనగా జరుగు జిల్లా వ్యాప్త బంద్ పొదలకూరు లో విజయవంతం



**పొదలకూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** గంజాయి ముఠా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య సంఘటనను నిరసిస్తూ డిసెంబర్ రెండవ తేదీన వామపక్ష, ప్రజా సంఘాలు తలపెట్టిన జిల్లా బంద్‌లో పొదలకూరు బస్టాండ్ సర్కిల్ నందు సిపిఎం, విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ సిఐటియు మండల కార్యదర్శి పంచాయతీ శ్రీనివాసులు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు వల్ల యువత చెడిపోతుందని యువత దేశానికి వెన్నుముక యువత మంచి మార్గంలో నడిచే విధంగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఎన్నో సదస్సులు నిర్వహిస్తూ గంజాయి పూర్తిగా అరికట్టాలని పెంచలయ్య ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడు. అవేర్నెస్ కార్యక్రమం వల్ల గంజాయి మీద పోలీసు వారు ఉక్కు పాదం మోపుతున్న సందర్భంలో గంజాయి బ్యాచ్ కక్ష పెంచుకొని పెంచలయ్యను అతి కిరాతకంగా హతమార్చారు. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే వాళ్ళని హతమార్చిన ఈ గంజాయి బ్యాచ్ కఠినంగా శిక్షించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి , డ్రగ్స్ విపరీతంగా కళాశాలలో పెరగడం అన్ని ప్రాంతాల్లో చూస్తున్నాం ఇలాంటి సందర్భంలో నెల్లూరులో ఆర్టిడి కాలనీలో పెంచలయ్య హత్య జర గడం బాధాకరమని ఇలాంటి సంఘటన రాష్ట్రంలో ఎక్కడ పునరావడం కావకుండా చూసుకోవాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు గౌరీ, మహేంద్ర, వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ నాయకులు, పాండు రషీద్, ఎస్ఎఫ్ఐ నాయకులు మస్తాన్, అనిల్, మోక్ష, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ నిర్బంధం.. పెన్షన్ డబ్బులు కాజేయడం.. ఖైదీలలా భోజనం



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** మండలంలోని కొత్త కోడూరు గ్రామంలో స్థానికుల వివరాల మేరకు ఒక మహిళను ఏకంగా ఇంట్లోనే బంధించి ఉంచుతున్నారన్న వార్త స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది.బయటకు వచ్చిన వివరాలు గ్రామంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశమయ్యాయి. పైనుంచి చూస్తే ఆమెకు అన్నీ ఉన్నట్టే అనిపించినా, వాస్తవానికి ఆమె పరిస్థితి దయనీయంగా ఉంది. ఆమెకు వచ్చే పెన్షన్ మొత్తాన్ని కూడా కాజేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పెన్షన్ కోసం ఆమె ఎదురు చూసినా, ఆ డబ్బు ఆమె చేతికి రాకుండానే మరెవరికి వెళ్లిపోతుందని గ్రామ స్త్రీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక భోజనం విషయానికి వస్తే ఖైదీలకు వేసినట్టుగా ముందుంచి వదిలేస్తున్నారు. మనిషిగా గౌరవం కూడా లేదు అని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాట్లాడలేని స్థితిలో ఉన్న ఆమెను ఇలా నిర్బంధించడం అమానుషమని మహిళలు మండిపడుతున్నారు. ఆమె ఆరోగ్యం, ఆత్మగౌరవం గురించి ఎవరికీ పట్టని ఈ దారుణ దృశ్యం చూసి గ్రామం మొత్తం దిగ్భ్రాంతికి గురైంది. రోజురోజుకు ఒంటరిగా ఇలా జీవించడం చూస్తుంటే మనసే పగిలిపోతోంది అని గ్రామస్థులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో ఆగ్రహం ఇంకా పెరుగుతోంది. కొత్త కోడూరులో జరుగుతున్న ఈ అన్యాయం ఎప్పటికైనా ఆగాలని, ఆమెను నిర్బంధన నుంచి విడిపించాలని, కనీసం తగిన సంరక్షణ మరియు గౌరవం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, మానవహక్కుల సంఘాలు వెంటనే స్పందించి ఈమెకు తగిన న్యాయం చేయాలని, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు కోరుతున్నారు. ఈ ఘటన గ్రామ మహిళల భద్రతపై మరొకసారి పెద్ద ప్రశ్నార్థక చిహ్నాన్ని ఉంచింది.

## 14లోపు ఇల్లు మంజూరు దరఖాస్తు పూర్తి చేసుకోవాలి



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** మండలంలోని గృహరహిత పేదలకు ప్రభుత్వం అందిస్తున్న కొత్త ఇళ్ల మంజూరు దరఖాస్తులకు ఈ నెల 14వ తేదీ చివరి గడువు అని కోడూరు నీటి సంఘం అధ్యక్షులు ఈదూరు బాబు నాయుడు గుర్తు చేశారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలోని నిరుపేదలు స్థానిక సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే ఆవాస్ ప్లస్-2024 సర్వేను డిసెంబర్ నిర్ణయించినలోపు పూర్తి చేయాలని కేంద్రం గడువు విధించిన నేపథ్యంలో, అర్హులైన ప్రతి కుటుంబం ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాబు నాయుడు సూచించారు. సర్వేలో ఆలస్యం చేయకుండా తమ వివరాలు సమయానికి నమోదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి ఇల్లు అందేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మండల ప్రజలు, ముఖ్యంగా ఈదూరు గ్రామంలోని గిరిజన కాలనీ,హరిజనవాడ, మిట్టపాలెం, రాయపురం ప్రజలు ఈ అవకాశాన్ని వదులుకోకుండా నిర్దిష్ట తేదీల్లోపు ఇళ్ల నమోదు, సర్వే ప్రక్రియలను పూర్తి చేయాలి అని రాపర్ల మల్లికార్జున ప్రసాద్ చౌదరి (బాబు నాయుడు) పిలుపునిచ్చారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



**వింజమూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని నడిమూరు ప్రాధమిక పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని స్థానిక ఎంపీడీవో కే.శ్రీనివాసులురెడ్డి మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందు తుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాన్నిరుచి చూశారు.భోజనం నిర్వహణ పట్ల ఎంపీడీవో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌక ర్యాలను ఉపయోగించుకుని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు వెంకట శేషయ్య, సీఆర్పీ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కార్యక్రమం వాయిదా

**కావలి,డిసెంబర్ 2 ప్రభాతవార్త :** దివ్యాంగుల దినోత్స వం సందర్భంగా దివ్యాంగులకు ఉపకరణాలు 3న పంపిణీ చేయాల్సి ఉండగా వాయిదా పడినట్లు టిడిపి విభిన్న ప్రతిబావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు వికలాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 10వ తేదిన బుధవారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్థలం నెల్లూరు సమీపంలోని వెంకటాచలం వద్దసిఆర్‌సి సెంటర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని దువ్యాంగులు గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డ్రగ్స్ మాఫియాపై వామపక్షాల బహిరంగ పోరాటం

**పాస్‌పోర్ట్ పోయినది**
కావలి, పులికొండవారి వీధి, డోర్ నెం.7-3-4కు చెందిన షేక్ సావన్ తండ్రి హలి మౌలాలి అను నాకు సంబంధించిన నెంబరు S2664940 గల పాస్‌పోర్ట్ తేది: 15-11-2025న కావలిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద జెరాక్స్ కొరకు వెళుతుండగా మార్గ మధ్యలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబర్లకు తెలియచేయగలరు.
Cell: 94914 69117, 94402 03322



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** ప్రజా నాట్యమండలి కళాకారుడు, సిపిఎం రూరల్ నాయకుడు కామ్రేడ్ పెంచలయ్యను డ్రగ్స్-గంజాయి మాఫియా దాడిలో హత్య చేసిన ఘటనపై మండలంలోని నరుకూరు సెంటర్ ఆగ్రహంతో రగిలిపోయింది. వామపక్షాలు, కార్మిక సంఘాలు, గ్రామస్తులు ఒక్కటై భారీ నిరసన ర్యాలీగా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా వీధులన్నీ కిక్కిరిశాయి. సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ మాఫియాల దౌర్జన్యాలకు వ్యతిరే కంగా ప్రజల విస్ఫోటక గళంగా మారి ంది. పెంచలయ్య హత్య నెల్లూరు జిల్లాలో డ్రగ్స్ నెట్‌వర్క్ ఎంతగా విస్తరించిందో స్పష్టంగా చూపిస్తున్నదని నాయకులు మండిపడ్డారు. డ్రగ్స్ మాఫియా అల్లరిని అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫల మయ్యారని నెల్లూరు జిల్లా ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుబోయిన రాజా ధ్వజమెత్తారు. యువతను నాశనం చేస్తున్న గంజాయి- డ్రగ్స్ పై కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక నిషేధిస్తామని చెబితే.ఇప్పుడు మాత్రం నిశ్శబ్దం. ఇది ప్రజలను మోసం చేసినట్లే అని రాజా తీవ్రంగా విమర్శించారు. మాఫియాను పెంచిపోషిస్తున్న రౌడీలను వెంటనే అరెస్టు చేయాలని, కామ్రేడ్ పెంచలయ్య కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న వారు నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నేత బండి శౌరి, సిపిఎం కార్యకర్తలు, ప్రజానాట్య మండలి అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా పేదలకు దుప్పట్లు వితరణ



**కావలి.డిసెంబర్2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 పథకంలో భాగంగా సంయుక్తసేవా సంస్థ ద్వారా దత్తత తీసుకొన్న శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలో బంగారు కుటుంబాలకు మంగళవారం కావలి పట్టణం నివాసులు పోలీస్ కానిస్టేబుల్ షేక్ బాబుల్, రమీజా దంపతుల సహకారంతో వారి కుమార్తె షేక్‌సాఫియా పుట్టినరోజు సందర్బంగా దుప్పట్లు వితరణ చేయడం జరిగింది.ఈ కార్యమ్రకంలో సంస్త వ్యవస్థాక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**కావలి,డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలంలోని ఏడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు విద్యావాలంటీర్ల చేత భర్తీ చేయుటకు రాష్ట్ర విద్యాశాఖ నుండి అనుమతి లభించిందని విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్యలు మంగళవారం తెలిపారు. మండలంలోని సోషల్, ఇంగీష్, తెలుగు, హిందీ, ఉర్దూ సబ్జెక్టులకు సంబంధించి పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన వారు ఈనెల 5లోపు దరఖాస్తులను ఎంఆర్‌సిలో సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 8247018352, 7013731031నెంబర్లను సంప్రదించాలన్నారు.

## కామ్రెడ్ పెంచలయ్య హత్యపై కావలిలో రాస్తారోకో



**కావలి,డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కామ్రెడ్ పెంచలయ్య హత్యను నిరసిస్తూ వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం కావలిలో రాస్తారాకో నిర్వహించారు. ఈ రాస్తారోకో ఏరియా వైద్యశాల నుంచి కోర్టు, ఆర్టీసి బస్టాండు సెంటర్‌కు ప్రదర్శనగా చేరుకొన్నారు. దీంతో వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. కామ్రేడ్ పెంచలయ్య మాదకద్రవ్యాలను నిర్మూళనకు పోరాటాలు చేస్తుండడంతో సహించలేని గంజాయి ముఠా పథకం ప్రకారం పెంచలయ్యను హత్య చేశారిన సిపిఎం, వామపక్ష నాయకులు తెలిపారు. దీనికి నిరసనగానే బంద్‌లో భాగంగా పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకయ్య, తిరుపాల్, మదన్‌మోహన్‌రావు, క్రిష్ణ మోహన్, మదుసూదన్‌రావు, సిపిఐ నాయకులు పి.బోస్, డి.దర్గాబాబు, ఎంఆర్‌పిఎస్ నాయకులు చేవూరి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పివినీల్, ఎస్‌కెఅహ్మద్, డివైఎఫ్ నాయకులు చెన్నయ్య, మహిళా సంఘం నాయకులు శ్యామల, శైలజ, షబీర షమీమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం వద్ద సిపిఎం నేతల ధర్నా



**బిట్రగుంట డిసెంబర్ 2 ప్రభాతవార్త :** నెల్లూరు లో ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్య గంజాయి బ్యాచ్ చేతుల్లో హత్య కావడన్ని నిరసిస్తూ బోగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా నిర్వహి ంచారు. జిల్లాలో గంజాయి విక్రయాలను అరికట్టాలని పెంచలయ్య హత్యకు కారకులు అయిన వారు ఎంతటి వారుఅయినా కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియర్ నేత తుమ్మల వెంకయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి సి. నర హరి తదితరులు పాల్గొన్నారు.

## కూలిన పాఠశాల ప్రహరీ.. భయాందోళనలో విద్యార్థులు



**వింజమూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణ పరిధిలోని పాతూరు ఆనందలహరి పాఠశాల ప్రహరి గోడ ఆదివారం సాయంత్రం కురుస్తున్న వర్షాల వల్ల కూలిపోయింది. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రహరీ గోడ పడిపోవడంతో పందులు, గేదెలు, కుక్కలు, మేకలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించడంతో విద్యార్థులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ చదువులు సాగిస్తున్నారు. పందులు తరగతి గదుల వరకు చేరుకుంటున్నాయని ప్రాంగణమంతా దుర్వాసన వెదజల్లుతుందని స్వచ్ఛమైన విద్యాలయాలుగా ఉండాల్సి న బదులు ఇప్పుడు వ్యాధుల నిలయాలుగా మారే అవకాశం ఉంది. ప్రహరి కూలిన విషయం ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కొండారెడ్డి ఎంఈఓను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పాఠశాలను పరిశీలించి ప్రహరి గోడలు నిర్మించాలని పాఠశాలకు పూర్వవైభవం కల్పించి విద్యార్థులకు భద్రత కల్పించాలని వారితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కార్మికుల ఆద్వర్యంలో నిరసనలు




**కలువాయి డిసెంబర్ 2 ప్రభాతవార్త :** కలువాయి మండలాన్ని నెల్లూరులోనే ఉంచాలంటు కలువాయిలోని ఆటో కార్మికులు పలు సంఘాల నాయకులు బస్టాండ్ కూడలి నందు మంగళవారం నిరసనలు తెలియజేశారు. పేద,మద్య తరగతికి చెందిన ఈ ప్రాంత వాసులందరం సౌకర్యంగా ఉండే నెల్లూరు జిల్లాను వదలి తిరుపతి జిల్లాకు ప్రయాణం చేయాలంటే అన్ని విధాల ఇబ్బందులకు ఎదుర్కోవలసిన దుస్థితి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వెలువడిన గజిట్‌ను అధికారులు ప్రజా ప్రతినిధులు మరొక్కసారి పరిశీలించి కలువాయి ప్రాంత వాసుల మనోభావాలను గుర్తించి నెల్లూరు జిల్లాలోనే కలువాయి మండలాన్ని కొనసాగించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.కలువాయి సేవ్ అంటు నినాదాలు చేశారు.

# రైతుల అభివృద్దే ధ్యేయం

**- జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో డీ ఆర్‌డీప పిడి నాగరాజ కుమారి**



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నెల్లూరు జిల్లా కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థ (ఎఫ్‌పిఒ)లు జిల్లాలో 14 మండల ఏఫ్‌పిఒలను (చేజెర్ల, మర్రిపాడు, కలువాయి, గుడ్లూరు, వోలేటివారిపాలెం, బోగోలు, రాపూరు, సైదాపురం, దుత్తలూరు, కలిగిరి, సంగం, ఇందుకూరుపేట, పొదలకూరు, వెంకటచలం) రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసుకుని వాటిని (ఎన్‌జిఒ)ల సహాయముతో భలోపేతం చేస్తూ వేగంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన శిక్షణలు, నైపుణ్యాలు, అవసరమగు లైసెన్స్‌లు, మార్కెటింగ్ కల్పన ఫైయార్షన్ ప్లాన్ చేసుకొనుటకు వర్క్ షాప్ నిర్వహించడమైనది. ఈ వర్క్ షాప్‌లో వి. నాగరాజ కుమారి, ప్రాజెక్ట్ డైరెక్టర్, డీఆర్‌డీఏ మాట్లాడుతూ ఫార్మర్ పొడ్యూజర్ ఆర్గనైజేషన్‌లలో అన్ని కార్యక్రమాలు చేయడానికి ఔత్సాహికులైన రైతులను డైరెక్టర్‌లుగా ఎంపిక చేసుకోవాలని, ఎఫ్‌పిఒలో వున్న రైతులు పండించే పంటలకు సంబంధించి కావలసిన (విత్తితనాలు, ఎరువులు మరియు మందులు) అన్ని ఏర్పాటు చేసుకునే విధంగాను, వాటికి కావలసిన లైసెన్స్‌లు అన్ని వ్యవసాయ శాఖ సహాయంతో తీసుకోవాలి, (మార్కెటింగ్, ప్రాసెసింగ్, బ్రాండింగ్ మరియు ప్యాకింగ్) కొరకు అవసరమగు శిక్షణలు, నైపుణ్యాలు, యంత్రాలు ఏర్పాటుకు, అవసరమగు నిధుల నిమిత్తము బ్యాంకుల నుండి పొందుటకు బిజినెస్ ప్లాన్‌ను తయారు చేసుకోవాలని ఎఫ్‌పిఒల ద్వారా రైతులందరికీ సహాయపడాలని దానిద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడితో పాటు ఈ సమావేశంకు 14 మండలాల ఫపో, బిఒడిలు, మండల సమాఖ్య పదాదికరులు ఏపిఎంలు, సిసి ఎఫ్‌పిఒ, డిఆర్‌డిఏ ఆఫీస్ సహాయక సిబ్బంది హాజరుకావడం జరిగింది.

# 39,40 డివిజన్లలో పూరైన వైకాపా కోటి సంతకాల సేకరణ




**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాత వార్త-విద్య :** ప్రభుత్వ మెడికల్ కళా శాలలను ప్రయివేటీకరించడాన్ని వ్యతిరేఖిస్తూ నెల్లూరు నగరనియోజక వర్గం లో చేపట్టిన కోటి సంతకాల సేకరణ లో భాగంగా 39,40 డివిజన్ల పరిధి లో స్థానిక వైకాపా నేతలు ప్రజలనుండి సంతకాలను సేకరించి వారి బాధ్య తలను పూర్తిచేశారు. పూరైన సంత కాల పత్రాలను మంగళవారం వైకాపా నగర ఇన్‌చార్జ్, తూర్పురాయల సీమ ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని స్థానిక నాయకులు ఆయన నివాసంలో కలిసి అం దజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరించటం దారుణమన్నారు. తమ ప్రభుత్వ పాలనలో మాజీ ముఖ్యమంత్రి అనేక మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి తెచ్చారని, వాటిని పూర్తిచేయలేక కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరించటం దారుణమన్నారు. ఇలా చేస్తే వైద్య విద్య మరింత ఖరీదు అవుతుందని, పేదలకు అందని ద్రాక్షలాగా మారుతుందన్నారు. దీనిని నివారించేదుకు తమ పార్టీ అత్యంత ప్రతిష్టాతకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణను చేపట్టిందన్నారు. నగరంలో అన్నీ డివిజన్‌లలో నాయకులు ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసేందుకు పాటు పడుతున్నారన్నారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ నాయకులు మాణికల సునీల్, 39వ డివిజన్ నాయకులు వావిలేటి ప్రసన్న, తౌఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# హైందవ ధర్మ ప్రచార వేదిక సమరత సేవా పౌండేషన్




**కలిగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త;** మారుతున్న కాలంలో వివిద మతాలు వా రు హిందులను పరమత మార్పిడికి ఉసి గొల్పు తున్న తరుణంలో పరమతాలనుండి మన హిందువు బందువులకు గుడిశనుండి గుడి వరకు తీసుకెల్లి వారి గుల్లోనే గుడి కట్టించి హైందవ ధర్మ మూలాలనుప్రతి మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లిన సంస్థ సమ రత సేవా పౌండేషన్ సంస్థ అని నెల్లూరు జిల్లా ధర్మప్ర చారక్ కర్రా బాస్కర్ తెలిపారు. సమరత సేవా పౌండేషన్ స్థాపించి (2015 డిసెంబర్ 2) పది సంవత్సరాలు నేటికి పూర్తయిన సందర్బంగా బాస్కర్ 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ఇదే డిశంబర్2వ తేదీ 2015న హైందవ మూలాలను ప్రతి గుడిశ వరకూ ప్రాచరం చేస్తూ పెద్దలు హైందవ ధర్మం వైపు సోదర సోదరీ మణులను ఏకతాటిపైన నడపడం పారంబించారన్నారు. ఈ సమరత సేవాసంస్థ 11వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్బంగా హింధూ బంధువులకు శుబాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ ఒక మహాను బావుడు పివిఆర్ ప్రసాద్ ఆలోచనల్లో ఏర్పడి ఈ నాడు దినదినాభివృద్ధి చెందుతున్న సంస్థ అన్నారు. వారి ఆలోచనలు , తిరుమల తిరుపతి కొండ ఆస్తాన దేవుడు శ్రీ కలియుగ వైకుంటవాసుడు ఆ శ్రీ వెంకటేశ్వరస్వామి దయతో ఈ సంస్థను ప్రారంబించి దిగ్విజయంగానడపగలుగుతున్నామన్నారు. సమరత సేవా పౌండేషన్ లక్ష్యాలు గురించి వివరిస్తూ స్తానిక హిందువులను కలిపేవిదంగా బజన కార్యక్రమాలు, సామాజిక సామరస్యానికి విఘాతంకలిగిస్తున్న మత మార్పిడిలను అడ్డుకోవడం, వెనుక బడిన హిందువులు ఉండే హరిజన, గిరిజన, మత్యకార ప్రాంతాలలోనే గుడులు కట్టించడం, ఆలయ నిర్మాణాలకు టిటిడి ద్వారా ఆర్దిక సహాయం అందించడం ,వారిలోనే ఒకరిని పౌరోహితులుగా నియమించడంవారిలో భక్తి భావన కలిగించడం జరుగు తుందన్నారు. అంతేగాక ఆలయ ప్రాంగణంలోనే బాల వికాస్ కేంద్రాలనూ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈక్రమంలో ఇప్పటికే జిల్లాలోహరిజన, గిరిజన, మత్యకార ప్రాంతాలలో 74 శీవారి ఆలయాలు నిర్మించడంజరిగిందన్నారు. కలిగిరి మండలంలోని క్రిష్ణారెడ్డిపాళెం శిద్దనకొం డూరు, పెద్దకొండూరు, వీరారెడ్డిపాళెం గ్రామాల్లోనూ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ అలయాల్లో దూప దీప నైవేదాయలు నిర్వరామంగా జరుగుతున్నాయన్నారు. జిల్లా మహిళాసహకన్వీనర్ అంజమ్మ, పైడి రమాదేవి, నేలపాటి రాణెమ్మ, కలిగిరి మండల గౌరవఅధ్యక్షులు కదిరిరంగారావు పాల్గొన్నారు.

# వరదనీటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 2 ప్రభాత వార్త :** వరదనీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని నెల్లూరు నగరపాలన సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంజనీరింగ్ అదికారులతో కలసి వరద ప్రాంతాల్లో పర్యటించారు. భారీ వర్షాలకు నీటి మునిగిన మాగుంట లేవుట్, కేకేఆర్, గౌతం పాఠశాల సమీపాన ఐదవ వీధిలో రోడ్డుపై నిలిచిన వరదనీటిని యుద్ధ ప్రాతి పదికన తొలగించేందుకు కచ్చా డ్రైయిన్స్ ఏర్పాటు చేసి నీటిని తొలగించాలన్నారు. విజయమహల్ గేటు ప్రాంతం నేతాజి ఫైలెట్ స్కూల్ పరిసర ప్రాంతాల్లోమెగా డ్రైవ్ కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు చేశారు. స్థానిక వెంటకరమణ హోటల్ సమీపంలోని అక్రమనిర్మాణాలను యుద్ధప్రాతిపదికన తొలగించి వరద నీటి ప్రవాహం సాఫీగా వెళ్ళేలాచర్యలు చేపట్టాలన్నారు. ఆయనవెంట నెల్లూరునగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్‌విభాగం, శానిటేషన్ విభాగం, అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనజీవన స్రవంతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 2 ప్రభా తవార్త :** దిత్వా తుఫాన్ నేపథ్యంలో నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు జన జీవన స్రవంతికి ఎలాంటి ఇబ్బందులు తల్తె కుండా నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వై.ఓ.నందన్ అదికారులకు ఆదేశిం చారు. నగరంలోని ప్రదాన ప్రాంతాలైన గాంధీబొమ్మ, విఆర్‌సి రామలింగాపురం, అండర్‌బ్రిడ్జి తదితర ప్రదేశాల్లో కమీషనర్ పర్య టించారు. ఈ సందర్బంగా ఆయన మాటాలడుతూ బారీ వర్షా లకు వరద నీరు రోడ్డుపై చేరకుండా డ్రైనేజిల్లో ఎప్పటికప్పుడు పూడికలు తీసివేయాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలుకాలువల్లో వేయ కుండా ప్రజల్లో అవగాహన తేవాలన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సైతం వరదనీరు సాఫీగా ప్రవహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# గంజాయి గుండాలను కఠినంగా శిక్షించాలి



**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** నెల్లూరు కల్లూరు పల్లిలో పెంచలయ్య హత్యకు కారణమైన గంజాయి గుండాలను కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్‌లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు యువతను చెడు మార్గాలవైపు వెళ్ళకుండా పెంచలయ్య వారిని వ్యాపారాలు, సామాజిక కార్యక్రమాలవైపు తీసుకెళ్ళడంతో గంజాయి వ్యాపారం చేస్తున్న అక్కడ స్థానికంగా ఉన్న గుండాలు తమకు అడ్డంగా ఉన్నాడని పెంచలయ్యను అత్యంత దారుణంగా నరికి చంపడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి మాదక ద్రవ్యాలు లేకుండా అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా అంతం చేయాలన్నారు. పోలీసులు గంజాయి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు,సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, రైతు సంఘం కార్యదర్శి పుత్తేటి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుతో తాటి బోయిన నారాయణ, కార్యదర్శి తంబి రమణయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు గరికపాటి సురేష్, నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, మద్దిశెట్టి సురేష్, నన్నం మాదవయ్య, షేక్ ఖాదర్‌బాషా, దత్త శ్రీకోటయ్య, క్రిష్ణప్రసాద్, మల్లికార్జున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూల్ వ్యాన్లు సమగ్ర భద్రతా తనిఖీలు



**సంగం డిసెంబర్ 2 ప్రభాతవార్త** మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు ఆధ్వర్యంలో సంగంలోని ప్రైవేటు స్కూల్ వ్యాన్లు సమగ్ర భద్రతా తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా ఫిట్‌నెస్, భద్రతా, నిబంధనలు అమలుపై దృష్టి సారించినట్లు వెహికల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బస్సులో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, అత్యవసర ద్వారం పనితీరు తనిఖీ చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# కురుస్తున్న వర్షం.. ఉరుస్తున్న కార్యాలయం..!

**- వింజమూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రమాదకర పరిస్థితి - దస్త్రాలకు, ప్రాణాలకు ముప్పు**



**వింజమూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** దిత్వాతుఫాన్ ప్రభావంతో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న చిరు జల్లులకే వింజమూరు తహసీల్దార్ కార్యా లయం ఉరుస్తూ, ప్రమాదకరంగా మా రింది. సుమారు 1982లో నిర్మించిన ఈ భవనం శిథిలావస్థకు చేరడంతో కొద్ది పాటి వర్షానికి కూడా కార్యాలయం చిత్తడి చిత్తడిగా మారిపోతోంది. కార్యాలయం స్లాబ్ అనేక నెర్రెలు(పగుళ్లు) ఇవ్వడంతో, వర్షపు నీరు నేరుగా స్లాబ్ నుంచి లోపలికి కారుతోంది. ఫలితంగా కార్యాలయంలో నీరు నిలిచిపోవడమే కాకుండా, గోడలు పూర్తిగా చెమ్మ ఎక్కుతు న్నాయి. దీని కన్నాఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ చెమ్మ కారణంగా గోడలకు ఎర్త్(విద్యుత్ లీకేజ్) కూడా పాస్ అవుతోంది. ఈ ప్రమా దకరమైన పరిస్థితుల్లో అటుద్యోగులు, ఇటు కార్యాలయానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గతంలో ఈ లీకేజీలను అదుపు చేసేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినప్పటికి, పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. సిబ్బంది ప్రతికూల పరిస్థితుల్లోనే విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్లాబ్ నుండి కారుతున్న నీటితో కార్యాలయంలోని ముఖ్యమైన దస్త్రాలు(ఫైల్స్), అలాగే ఫర్నిచర్ పాడవు తున్నాయి. తక్షణం స్పందించాల్సిన అవసరం ఉందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి , ప్రజలకు, ఉద్యోగులకు భద్రత కల్పించేలా వింజమూరు తహసీల్దార్ కార్యాల యాన్ని శాశ్వత మరమ్మత్తులు లేదా కొత్త భవన నిర్మాణం చేపట్టాలని కోరుకుంటున్నారు.

# పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నేతలు



**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త-విద్య :** ఇటీ వల గంజాయి మూకల దాష్టికంలో అత్యంత కిరాతకంగా హత్యగావించబడిన పెంచలయ్య కుటుంబాన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పరామర్శించారు. నగరంలోని స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలోని మృతుని నివాసానికి వెల్లిన ఆయన బాధితుని బార్య, పిల్లలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. తోలుత పెంచలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా గునుకుల మాట్లాడుతు జిల్లాలో జరిగిన ఈ హత్య ఉదంతాన్ని తమ పార్టీ అధినేత , రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెల్లి నిందితులకు కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు ఎటువంటి ఒత్తిడిలకు, బయపడాల్సిన అవసరం లేదని తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. జిల్లాలో గంజాయి, మారకద్రవ్యాల వినియోగం పెరిగిందని, గంజాయిని నివారించేదుకు ప్రయత్నించిన పెంచలయ్యను కాపుకాచి, అత్యంత కిరాతకంగా ఆయన కుమారుడు కళ్లముందే కత్తులతో నరికి చంపటం అత్యంత హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితుని బార్య తమను నిందితులకు కఠినంగా శిక్ష పడాలని కోరిందని, సమాజంకోసం పనిచేసిన తన భర్త నేడు ప్రాణాలు కోల్పోవటం బరించలేకపోతున్నామని ఆమే తెలిపిందన్నారు. ఈ సంఘటనను సబ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. గంజాయిని అరికట్టేందుకు అసువులు బాసిన పెంచలయ్య ఆశయాలకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధాకర్, ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, నరహరి, వర్షన్ పాల్గొన్నారు.

# గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలి

## : బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ప్రజల ఆకాంక్షల మేరకు గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని బీజేపీ సీనియర్ నాయకులు మిడతల రమేష్ మంగళ వారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అధికారంలోకి వస్తే గూడూరును నెల్లూరులో జిల్లాలో కలుపుతామని ఇచ్చిన హామీని విస్మరించారని గుర్తు చేశారు. గూ డూరుతో పాటు కలువాయి, రాపూ రు, సైదా పురం మండలాలు తిరుపతి జిల్లాలోకి వెళ్లడం మూలన నెల్లూరు జిల్లా విలువైన సంపదను కోల్పోతుందని అభిప్రాయపడ్డారు. సహజ వనరులు, అటవీ సంపద, మైకా గనుల నుంచి నెల్లూరు జిల్లాకు వచ్చే విలువైన సంపదను కోల్పోతామని వివరించారు. ప్రభుత్వం పునరాలోచించి ప్రజాభీష్ట మేరకు నిర్ణయం తీసుకోకుంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా ఈ నాలుగు మండలాల ప్రజలు తమ నిరసనను అభ్యంతరాలను వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పశుసంవర్ధకశాఖలో పలువురికి పదోన్నతి



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పశుసంవర్ధకశాఖలో పలువురు ఉద్యోగులకు సహాయ సంచాలకులుగా ఉప సంచాలకులుగా పదోన్నతి లభించింది. వీరిని ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ ఆఫీసర్స్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ జాయింట్ డైరక్టర్, డాక్ట్ రమేష్ నాయక్, ఉప సంచాలకులు డాక్టర్ టి.సోమయ్య, డాక్టర్ మాలకొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడ్కో లబ్దిదారులకు ఈజీ హోమ్ ఫైనాన్స్ ద్వారా లోన్ మేళా



**కావలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** కావలి మునిసిపాలిటి నందు మున్సిపల్ జి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టిడ్కో లబ్దిదారులకు ఈజీ హోమ్ ఫైనాన్స్ ద్వారా కావలి పురపాలక సంఘం కార్యాలయం నందు మంగళవారం లోను మేళా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లా డు తూ లో సిబిల్, వయసు ఎక్కువ మొదలగు కారణముల వలన బ్యాంకు వారు ఋణ మంజూరుకు నిరాకరించగా వారి స్వంత ఇల్లు కల నెరవేర్చు కోలేని వారి కోసం మన ప్రభుత్వం ఈజీ హోమ్ ఫైనాన్స్ ద్వార ఋణ మంజూరు అవ కాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు. లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలెనని తెలియజేయడమైనది. ఈ మేళకు రాని వారి కోసం నేడు లోన్ మేళా మరల నిర్వహించడం జరుగునని తెలియజేశారు. లబ్దిదారులు తీసుకోరావలసిన డాక్యుమెంట్లు ఆధారు కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకము, ఏటీఎంకార్డు, ఒరిజినల్ ఇంటి పట్టా, తమ కుటుంబ సభ్యులలో ఒకరిని సంయుక్త లబ్దిదారునిగా చేర్చి వారి ఆధారు, పాన్ కార్డు, బ్యాంకు అకౌంటు పుస్తకం తీసుకొని రావలసినదిగా తెలియజేసారు.

# ప్లాస్టిక్ అండ్ ఏస్టెటిక్ సర్జరీలో విప్లవాత్మక మార్పులు

**ఇప్పుడు జిల్లాల స్థాయిలోనే అందుబాటులో అంటున్నారు**
**- మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఏ.వి రెడ్డి**



**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త -వైద్యం** 21వ శతాబ్దం ప్రారంభం నుంచి ప్లాస్టిక్ సర్జరీ రం గంలో మాహత్తరమైన పురోగతి చోటు చేసుకుంది. జన్యుపరమైనలోపాలు, శరీర అభివృద్దిలో ఏర్పడే అసమానతలు, వయస్సు పెరుగుదలతో వచ్చే మార్పులను సరిచేయడంతో ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ కీలక పాత్రపోషిస్తోంది. నేటి సమాజం ప్లాస్టిక్ సర్జరీని కేవలం అందాల శస్త్ర చికిత్సగా భావించినా ఇది రూపం, ఆకృతి విశ్వాసాన్ని పునరుద్దరించే వైద్యశా ఖగా నిరూపించుకుంది. సిలికాన్, టైటానియం, పాలిథిలిన్ వంటి పదార్థాలతో తయారైన అల్లో ప్లాస్టిక్ ఇంప్లాంట్లు ముఖ నిర్మాణం సరి చేయడంలో మొహం- దవడ ఎముకలను సరి చేయడంతో ముక్కు ఆకృతిలో మార్పులు చేయడంలో అలాగే ఛాతీ ఆకృతిని మెరుగుపరచడంలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. క్యాన్సర్ కారణంగా మాస్టెక్ట మీ చేసిన మహిళల్లో ఛాతీ పునర్నిర్మాణానికి కూడా బ్రెస్ట్ ఇప్లాంట్లు కీలకంగా మారాయి. సాధారణ చికి త్సలైన ఫిల్లర్స్, బోటాక్స్ వంటి ప్కఇయలు అవు ట్‌పేషెంట్‌గా చేయవచ్చు. కానీ మరింత క్లిష్టమైన శస్త్ర చికిత్సలకు డే- కేర్ లేదా స్వల్ప కాలిక ఆసుపత్రి బస అవసరం అవుతుంది. రెనోప్లాస్టి ఫేస్ లిఫ్ట్, కను బొమ్మలు, కను రెప్పల శస్త్ర చికి త్సల, దవడ/ గడ్డంసరి చేయడం, లైఫో లైపోసక్షన్, అబ్డోమి నోప్లాస్టి వంటి శస్త్ర చికిత్సలు ఆకృతిని మెరుగు పరచడంలో వయస్సు ప్రభావాన్ని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా ఉంటా యి. ఇవి ఎక్కువ కాలం నిలిచే ఫలితాలు ఇస్తాయి. అయితే జీవనశైలి వయస్సు ఆధారంగా మార్పులు చోటు చేసుకోవచ్చు. పురుషుల్లో కనిపించే గైనోకోమాస్టియా సమస్యకు యువకులు, మానసిక ఒత్తిడి కారణంగా అధికంగా శస్త్ర చికిత్సకు మొగ్గు చూపుతుంటారు. ముఖ్యంగా ఈ శస్త్ర చికిత్సలన్నీ కనబడని మచ్చలతో చేయగలగడం వల్ల చాలా మంది రహస్యంగా ఈ చికిత్సలను పొందడానికి ఆ సక్తి చూపుతున్నారు. ముఖ్యంగా, ఈఆధునిక ప్లాస్టిక్ ఏస్టెటిక్ శస్త్రచి కిత్సలు ఒకప్పుడు మెట్రోనగరాలకే పరిమితం అయితే ఇప్పుడు జిల్లా స్థాయి కేంద్రాల్లో కూడా అ త్యున్నత నాణ్యతతో తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యంతో అందుబాటులో ఉన్నాయి. దీంతో పట్టణ, ఉప నగర గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యు త్తమ వైద్యాన్ని పొందగలుగుతున్నారు.

## వైజాగ్‌లో జరిగిన ఐఓఎస్ జాతీయ సదస్సులో

# డాక్టర్ ఎస్ గౌరి శంకర్‌కు అవుట్ స్టాండింగ్ ఆర్థోడాంటిస్ట్ అవార్డు




**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త -వైద్యం** నారాయణ డెంటల్ కాలేజీ నెల్లూరులో ఆర్థోడాంటిక్స్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎస్ గౌరి శంకర్ ఇటీవల వైజాగ్‌లో జరిగిని ఇండియన్ ఆర్థో డాంటిక్ సొసైటీ జాతీయ సదస్సులో ప్రతిష్మాత్మక అవుట్ స్టాండింగ్ ఆర్థో డాంటిస్ట్ అవార్డు పొందారు. దేశ వ్యాప్తంగా ఎంపికైన ఐదుగురిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన మొదటి వ్యక్తిగా ఈ గౌరవం అందుకోవడం విశేషం. ఆయన హైదరాబాద్ ప్రభుత్వ దంత కళాశాల నుంచి బీడీఎస్, మణిపాల్ నుంచి ఎండీఎస్ పూర్తి చేశారు. 25 ప్లస్ ఏళ్ల బోధన అనుభవంతో పీజీ గౌడ్, ఎగ్జామినర్‌గా, కడప ప్రభుత్వ దంత కళాశాల తొలి ఆర్థోడాంటిక్ విభాగాధిపతిగా పని చేశారు. డెన్ టెస్ట్ సహా ఎనిమిది పుస్తకాలకు రచయితగా 60కు పైగా శాస్త్రీయ ప్రచురణలు, 500 కు పైగా రివ్యూలతో ఆయన అత్యుత్తమ శాస్త్రీయ సేవలు అందించారు. ఆయన శ్రీ సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా 75 కు పైగా ఉచిత దంత క్లెఫ్ట్ శిబిరాలు నిర్వహించారు. 25 ఏళ్లుగా టీటీడీ ఆసుపత్రులకు గౌరవ కన్సల్టెంట్‌గా సేవలందిస్తున్నారు. అదే విధంగా 36 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ అవార్డు సందర్భంగా డాక్టర్ గౌరి శంకర్ నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ, మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్, డీన్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధనలకు ఇచ్చే ప్రోత్సాహం అధ్యాపకుల శాస్త్రీయ కార్యకలాపాలకు అందించే ఫండింగ్, ఎల్లప్పుడూ సానుకూల విద్యా వాతావరణం తన ఎదుగుదలకు ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. ఈ సంస్థ ఇచ్చిన అవకాశాలు తన ప్రొఫెషనల్ గుర్తింపునకు మరింత విలువను చేర్చాయని, అవార్డు ఎంపికలో కూడా ఇది కీలక పాత్ర పోషించిందని తెలిపారు. 15 ఏళ్లుగా నారాయణ డెంటల్ కాలేజీలో పని చేయడం తన కెరీర్‌లో ముఖ్యమైన భాగమని, నారాయణ పేరుతో ఈ జాతీయ గౌరవం అందుకోవడం తనకు అత్యంత గర్వకారణమని అన్నారు.

# డాక్టర్ రామస్వామిని సత్కరించిన ప్రసాద్‌రెడ్డి



**కావలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రముఖ డాక్టర్ రామస్వామి మల్టిస్పెషాలిటి ఆసుపత్రి అధినేత మంచికంటి రామస్వామిని పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ నోటి ప్రసాద్‌రెడ్డి ఆయన ను మంగళవారంమర్యాదపూర్వకంగా కలసి పూలమాల వేసి దుశ్శాలవతో సత్కరించారు. ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామస్వామి పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు, సాయాన్ని అందించారన్నారు. రానున్నరోజుల్లో ఐఎంఏచే మరింత పేద ప్రజలకు సేవ చేస్తూ అండగా నిలవాలని ఆకాక్షించారు.

# డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి వినియోగదారుల నుండి హృదయపూర్వక అభినందనలు



**నెల్లూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు టౌన్‌లోని బాలాజీ నగర్‌కు చెందిన వినియోగ దారుడు శ్రీ సత్యనారాయణ మూర్తి , తమ ప్రాంతంలో విద్యుత్ లైన్లకు చెట్ల కొమ్మలు తగులుతున్న అసౌ కర్యాన్ని డిసెంబర్ 1వ తేదీన నిర్వహించిన"డయల్ యువర్ సీఎండీ" కార్యక్రమం ద్వారా తెలియజేశారు. వినియోగదారుని ఫిర్యాదును అందుకున్న వెంటనే, ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణి సంస్థ (APSPD CL) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యల్. శివ శంకర్, ఐఏఎస్ స్పందించి, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎండీ ఆదేశాల మేరకు, రామ్మూర్తి నగర్ డిప్యూటీ ఇంజనీర్ శ్రీ ఎన్. సునీల్‌కుమార్ తన సాంకేతిక సిబ్బందితో కలిసి ఈ రోజు వినియోగదారుని నివాసానికి చేరుకుని సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యుత్ లైన్ల కు చెట్ల కొమ్మలు తగులుతున్నాయని గుర్తించిన అధికారులు, ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే చెట్ల కొమ్మలను తొలగించే పనిని ప్రారంభించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా వినియోగదారుడు శ్రీ సత్యనా రాయ ణ మూర్తి మాట్లాడుతూమా సమస్యను చాలా త్వరగా పరిష్కరించిన సీఎండీకి నా హృదయపూర్వక ధన్య వాదాలు. అదేవిధంగా వెంటనే స్పందించి పని పూర్తిచేసిన డిప్యూటీ ఇంజనీర్ సునీల్ కుమార్ వారి సిబ్బం దికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. "డయల్ యువర్ సీఎండీ" వంటి ప్రజాభిముఖ కార్యక్రమాలు సాధారణ ప్రజల నుండి వచ్చే సమస్యలను వేగంగా పరిష్క రించడంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ఇలాంటి కార్యక్ర మాన్ని ప్రారంభించి నందుకు సీఎండీకి నా అభినందనలు." అని తెలిపారు. APSPDCL వినియోగదారుల ఫిర్యాదులకు ప్రాధాన్య తనిస్తూ, సేవలలో పారదర్శకత, వేగవంతమైన స్పందనకు కట్టుబడి ఉన్నట్లు సంస్థ అధికారులు తెలిపారు

# ప్రజలకు అందించాల్సిన మందులు చెత్త పాలు



బిట్రగుంట, **డిసెంబర్ 2, ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంట సచివాలయం వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పేదల అనారోగ్యం కోసం ఉపయోగపడే మందులు బయట వెనుక పడివున్న ఉదంతం వెలుగు చూసింది. ఇవి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన మందులుగా స్థానికులు చెబుతున్నారు.. ఈ టాబ్లెట్లు ప్రజలకు అందించకుండా ఇక్కడ ఎందుకు పడి వేశారు అనేది అక్కడి ప్రజల ప్రస్నార్థకంగా మారింది. ప్రజలకు సకాలంలో మందులు అందిస్తే, ఎందరో ప్రజలు అనారోగ్యం పాలు అవకుండా ఉంటారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఇలా ప్రజలకు ఇవ్వకుండా భద్రపరిచి ఇలా చెత్తలో పడవేయటం ఎంత వరకు సబబని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...

# కావలి ఎంపిడిఓగా నూతన బాధ్యతలు చేపట్టిన రహీం



**కావలి, డిసెంబర్2 ప్రభాతవార్త :** కావలి ఎంపిడిఓగా ముజిఫర్ రహీం నూతనంగా మంగళవారం బాధ్యతలుచేపట్టారు. ఈయన వైఎస్ఆర్ కడపజిల్లా శ్రీఅవదూత కాశీనాయన మండలం డిప్యూటి ఎంపిడిఓగా పని చేసి పదోన్నతిపై కావలిఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది ఆయనను స్వాగతం పలికి అభినందించారు.